నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మంచిర్యాల కుమ్రం భీం ఆసిఫాబాద్

శుక్రవారం 21 జూలై 2023 | FRIDAY, JULY 21, 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | పేజీలు PAGES : 12




## కుల వృత్తులకు కేసీఆర్ అండ

↑ చెక్కులు అందుకున్న కులవృత్తిదారులతో మంత్రి ఐకే రెడ్డి

- నియోజకవర్గంలో 300 మందికి సాయం
- దేశంలోనే ఇలాంటి పథకం ఎక్కడా లేదు..
- బీసీల కోసం సీఎం చారిత్రాత్మక నిర్ణయం
- అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- నిర్మల్‌లో రూ.లక్ష సాయం పంపిణీ ప్రారంభం

.. మధ్యపేజీలో

# కన్నీళ్లు పెట్టించే కాంగ్రెస్సా.. రైతు క్షేమం కోరే బీఆరెస్సా..

మధ్య పేజీలో

### రైతన్నలు ఏ సర్కారు కావాల్నో ఆలోచించండి



లక్షెట్టిపేట : రైతు వేదిక వద్ద నినాదాలు చేస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు, రైతులు, ప్రజాప్రతినిధులు

- 60 ఏండ్లలో హస్తం చేసిందేమీ లేదు
- పల్లెల్లోకి వచ్చే ఆ పార్టీ నేతలను తరిమికొట్టాలి
- దమ్ముంటే 'మూడు గంటల కరెంట్' మేనిఫెస్టోతో ఎన్నికలకు రావాలి
- టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి రాజకీయ సన్యాసం తప్పదు
- రైతు సభల్లో మంత్రి ఐకే రెడ్డి, ఎమ్మెల్యేలు
- 24 గంటల ఉచిత విద్యుత్‌పై ఏకగ్రీవ తీర్మానాలు

''**మూడు గంటల కరెంటిచ్చి** కన్నీళ్లు పెట్టించే కాంగ్రెస్ కావాల్నో.. రైతు సంక్షేమం కోరి మూడు పంటలకు భరోసానిస్తున్న బీఆర్ఎస్ కావాల్నో ఆలోచించుకోవాలి. మన ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగునీరందించడంతో పాటు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేస్తుంటే కాంగ్రెస్ నాయకులకు మింగుడుపడడం లేదు. ధమ్ముంటే 3 గంటల కరెంట్ అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టి ఎన్నికలకు రావాలి. 60 ఏండ్ల పాలనలో ఆ పార్టీ రైతులకు చేసిందేమీ లేదు. గ్రామాల్లోకి వస్తే తరిమికొట్టాలి. రైతులతో పెట్టుకున్న టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి రాజకీయ సన్యాసం తప్పదు'' అని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, ఆత్రం సక్కు, విఠల్‌రెడ్డి, రాథోడ్ బాపురావు, అజ్మీరా రేఖా నాయక్, జోగు రామన్న పేర్కొన్నారు. గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సమావేశాల్లో కాంగ్రెస్ కరెంట్ వ్యాఖ్యలపై రైతులతో చర్చించారు. ఏకగ్రీవ తీర్మానాలు చేసి.. ఆ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



తిర్యాణి : రైతు వేదిక వద్ద కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న రైతులు, ప్రజాప్రతినిధులు



వాంకిడి: నవేధరి చెరువు మత్తడి దుంకుతుండడంతో చేపలు పడుతున్న యువకులు

# వీడని ముసురు

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేని వాన

- పరవళ్లు తొక్కుతున్న ప్రాణహిత, గోదావరి
- ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు.. వంకలు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- ప్రాజెక్టుల్లోకి భారీగా వరద.. గేట్లు ఎత్తి నీటి విడుదల
- కనువిందు చేస్తున్న జలపాతాలు

.. వివరాలు 2లో



కౌటాల : తుమ్మిడిహట్టి వద్ద నిండుకుండలా ప్రాణహిత నది



కుమ్రం భీం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో దిగువకు వెళ్తున్న వరద

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను** ముసురు వీడడం లేదు. నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా పడుతున్నది. ప్రాణహిత, గోదావరితో పాటు వాగులు.. వంకలు ఉప్పొంగి ప్రవహిస్తుండగా, పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నది. ప్రాజెక్టుల్లోకి భారీగా వరద వచ్చి చేరుతుండగా, యంత్రాంగం గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతూ జాలరులకు హెచ్చరికలు జారీ చేసింది. ఇక అక్కడక్కడా జలపాతాలు కనువిందు చేస్తుండగా, చూసేందుకు జనం క్యూ కడుతున్నది.

## సింగరేణి వృద్ధిలో యువత పాత్ర కీలకం

కారుణ్య ఉద్యోగులు సంస్థ వారసత్వాన్ని పునికిపుచ్చుకోవాలి

..7లో

- ఉద్యోగాల కోసం పైరవీలు చేయద్దు
- శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి
- 32 మందికి 'కారుణ్య' నియామక పత్రాల అందజేత



శ్రీరాంపూర్‌లో మహిళకు కారుణ్య నియామక పత్రం ఇస్తున్న జీఎం

## సర్కారు బడుల్లో మెరుగైన విద్యనందించాలి

- ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్
- జైనూర్ మండలంలోని ఆశ్రమ పాఠశాలలు తనిఖీ

.. వివరాలు 8లో



జైనూర్ : పాఠం బోధిస్తున్న పీవో చాహత్ బాజ్‌పాయ్